

# మాజీ మేయర్ అమర్ సింగ్ పుట్టినరోజు వేడుక

## - శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి,భూక్యా సుమన్

అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, ఫిబ్రవరి 26: పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భూక్యా సుమన్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పద్మారెడ్డి, సుమన్ నాయక్, మాట్లాడుతూ అమర్ సింగ్ ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని, ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# త్రిలింగేశ్వరుడిని దర్శించుకున్న ఎంపీ

- శివన్నామస్మరణలో

## ఎమ్మెల్యే, జనక్ ప్రసాద్ దంపతులు






అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 26: పెద్దపల్లి జిల్లాలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మినిమం వేజ్ చైర్మన్, ఐ ఎన్ టి సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ దంపతులు రామగుండం కార్పొరేషన్ పరిధి జనగామ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం, అర్చన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులచే తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాకతీయుల కాలం నాటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేయి సంవత్సరాల చరిత్ర కలిగిన త్రిలింగ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడం మహాభాగ్యమని, మహాశివరాత్రి పర్వదినాన స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# పరమశివుని ఆశీస్సులతో సకల జనులు సుఖ సంతోషాలతో వర్ధిలాలి: కోరుకంటి చందర్

అక్షర వేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 26: పరమశివుని ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గం సకల జనులంతా సుఖ సంతోషాలతో వర్ధిలాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ స్వామి వారిని వేడుకున్నారు. మహశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ప్రజలందరికి మహశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివయ్య దివేనాలు ప్రజలందరిపై ఉండాలన్నారు.



# 'సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు-25కు ప్రొ.కుమార్ మొలుగారం ఎంపిక



హైదరాబాద్, ఫిబ్రవరి 26 (అక్షర వేదం) : జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ.కుమార్ మొలుగరం ఈ సం. సర్ సివి రామన్ ఎక్స్ లెన్సీ అవార్డు-25కు ఎంపిక చేసినట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈనెల 28న ఈ అవార్డును ఓయూ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రొ.కుమార్ ఓయూ నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి.యూ నుండి మాస్టర్స్ డిగ్రీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి నుండి డాక్టరేట్ పొందాడని పేర్కొన్నారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు', ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఇయర్ 2018 ఇంజనీర్' అవార్డు, 2019లో స్మార్ట్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. ఓయూ శతాబ్ది ఉత్సవాలతో పాటు ప్రక్రియలను ఆధునీకరించడానికి పరీక్షల విభాగంలో అనేక డిజిటల్ సంస్కరణలను ప్రారంభించాడని చెప్పారు. 2018 నుండి 2021 వరకు ప్రతిష్టాత్మక యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్‌గా కళాశాల కార్యకలాపాల ఆటోమేషన్‌తో సహా సాంకేతిక సంస్కరణలకు నాయకత్వం వహించాడని తెలిపారు. ప్రొ.కుమార్ ను ఓయూ శతాబ్ది వారసత్వానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా తెలంగాణ ప్రభుత్వం నియమించిందన్నారు.

# కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

- కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
- "ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



బచ్చన్నపేట, ఫిబ్రవరి 26 :(అక్షరవేదం):- కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం కొడువటూర్ గ్రామంలోని సిద్ధులగుట్ట దేవాలయం ఆవరణలో కురుమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ అయిలయ్య మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్య పరంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కురుమల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురుమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ భానుక శివరాజ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత- వెంకన్న, సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందే నాని కురుమ, రాష్ట్ర నాయకులు అందే బీరన్న, అందె అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, సూర్ణ శ్రీశైలం, కామల్ల అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, సూర్న శ్రీకాంత్, మీస పార్వతి- సత్యనారాయణ, గౌండ్ల శ్రీనివాస్, చిగుళ్ల రాములు, కదారి నవీన్, రాజు, మల్లేశం, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు: సీపీ శ్రీనివాస్

- కమిషనరెట్ అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహణ
- 163 బిఎన్ఎస్ఎస్ -2023 సెక్షన్ అమలు.. పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 26: రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్స్ వ్యాప్తంగా పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు108, లొకేషన్లు 36 ఉన్నాయి. పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేశామని, పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగింది. రూట్ మొబైల్స్ 19, స్ట్రైకింగ్ ఫోర్స్ 17, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 05, ఎఫ్ఎస్టి, విఎస్టి టీమ్స్....07 నియమించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది 560 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సీపీ ఎం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏసీపీలు డివిజన్ పరిధి, సర్కిల్ పరిధిలో సిఐ లు బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు 25 నుండి 28వరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్-2023 సెక్షన్ అమలు ఉత్తర్వులు జారీ చేశారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సీపీ సూచించారు.

# తునికి ఆకుకట్టకు కూలీ రేట్లు పెంచాలి: కె విశ్వనాథ్



అక్షర వేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 26: తునికి ఆకు 50కట్టకు 6రూపాయలు పెంచుకునేందుకు పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ( చంద్రన్న వర్గం) పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి కే విశ్వనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి లో కరపత్రం విడుదల చేశారు. విశ్వనాథ్ మాట్లాడుతూ, తునికాకు రేట్లు పెంచుకోవడం, కళ్ళేదారుల జీతాలు ఇతర అన్ని రకాల పనులకు కూడా తమ కూలిరేట్లు పెంచుకొనుటకు ముందుకు రావాలని, అవసరమైతే సమ్మె కైనా సిద్ధమై కూలీలు తమ శ్రమ కు తగ్గ కూలి రేట్ల సాధనకై పోరాటాలు సాగించాలని పేదలకు కూలీలకు నిత్యావసరమైన సరుకుల రేట్లు సామాన్య మానవునికి అందుబాటులో లేకుండా మిన్నంటుతున్నాయన్నారు. తునికి ఆకు కూలీ రేట్లు డిమాండ్స్ అమలు అయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్. బీమన్న, ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. లచ్చన్న రాంచంద్రం యల్. సంతోష్,వేణు, సత్యం, రాజానర్సు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదిన వేడుక

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి
- మాజీ మేయర్ అజయ్ యాదవ్
- ఫిర్జాదిగూడ,బోడుప్పల్ జంట కార్పొరేషన్ల మాజీ కార్పొరేటర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు







అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, ఫిబ్రవరి 26: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆయన నివాసంలో నిర్వహించిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ కార్పొరేటర్లు పాల్గొని మాజీ మేయర్ అమర్ సింగ్ ని శాలువా తో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో సుదీర్ఘ కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో పిర్జాదిగూడ, బోడుప్పల్, మున్సిపల్ కార్పొరేషన్ వివిధ డివిజన్లో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే రాజ్ ఠాకుర్

- నియోజకవర్గంలోని శివాలయాలలో

## ఎమ్మెల్యే సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు





అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 26: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గం శివనామ స్మరణతో మారు మోగింది. బుధవారం ఉదయం నుండి నియోజకవర్గంలోని ప్రసిద్ధిగాంచిన జనగామ శ్రీ శ్రీ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేశారు. అలాగే గోదావరిఖనిలోని కోదండ రామాలయంలోని శివాలయం, పవర్ హౌస్ కాలనీలోని కాశీ విశ్వేశ్వరాలయం, బసంత్ నగర్ సమీపంలోని బుగ్గ రామలింగేశ్వరాలయం తదితర శివాలయాలలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన నియోజకవర్గం లో ప్రజలు శివనామ స్మరణలో భక్తి భావనతో విరాజిల్లుతున్నారని, ఆధ్యాత్మిక సోభితమైనదని ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండేవిధంగా సుఖ సంతోషాలతో భక్తులను దీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెలవెలబోతున్న గోదారి..

- భక్తుల పుణ్యస్నానాలకు ఏర్పాట్లు చేయలేని

## అసమర్థ పాలకులు.. కోరుకంటి చందర్

అక్షరవేదం/గోదావరిఖని: ఫిబ్రవరి 26: తెలంగాణ ఉద్యమ నాయకులు సిఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ పదేళ్లు పచ్చగా కళకళలాడిందని, అసమర్థ కాంగ్రెస్ పాలనలో కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, నాడు గోదావరినది నిండుకుండలా జలకళ సంతరించుకుంటే నేడు కాంగ్రెస్ పాలనలో గోదావరినదిలో నీళ్లు లేక వెలవెలబోతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే గోదావరినదిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ ఎంతో ముందు చూపుగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరినదిని నిండుకుండలాగా మార్చరన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హాయంలో తాము ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో గోదావరినదిపై తెప్పాల పోటీలు నిర్వహించామని చెప్పారు. మహశివరాత్రి పర్వదినం నాడు భక్తులు గోదావరినది స్నానం అచరించడం అనవాయుతిగా వస్తుందని కాని స్నానాలు చేసేందుకు సరైనా నీరు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఇది కాంగ్రెస్ పార్టీ అసమర్ధత పాలనకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన మార్పు ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలతో అమలు కాని హామిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, కోడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, రామరాజు ఉన్నారు.



